23102023-MAI-08_Layout 1 10/23/2023 3:25 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com



బంగారు తెలంగాణకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లపాటు ఉద్యమించి, కేంద్రంతో కొట్లాడి సాధించుకొన్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు, తాగు నీరు, మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి, రైతుల సర్వతోముఖాభివృద్ధి, మహిళాభ్యున్నతి, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి.... ఇలా ఏ రంగం చూసిన అభివృద్ధిలో ముందుకుపోతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్నది. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ అభివృద్ధి పరుగులు ఆగకుండా ఉండాలంటే.. అందరూ ఆశించిన బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలంటే ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం ఒక్కటే మార్గం.

డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు
92465 26899

బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో చూశాక.. తెలంగాణకు బీఆర్ఎస్సే కరెక్ట్ పార్టీ.. కేసీఆరే సరైన ముఖ్యమంత్రి అని మళ్లీ ఒకసారి రుజువైంది. విద్యార్థుల దగ్గర్నుంచి వృద్ధుల వరకు.. నిరుద్యోగుల నుంచి మహిళల వరకు.. దివ్యాంగులు, వితంతువులు, రైతులు, సామాజిక నిమ్నవర్గాలు, ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణాలు ఒక్కరేమిటి.. తెలంగాణంతా

ఒకవైపు తన హామీలను ఇంకోవైపు తక్కెడలో సరిగ్గా తూచి అందరికీ సమన్యాయం చేశారు. ఇంతకన్నా గొప్ప మ్యానిఫెస్టో ఉంటుందా? దీన్ని ఇతర రాష్ట్రాలు.. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం రూలింగ్ నేషనల్ పార్టీ దేశ ప్రజల కోసం కాపీ పేస్ట్ చేసినా ఆశ్చర్యపోనక్కరలేదు. అంతకు ముందు కేసీఆర్ రైతుబంధు, రైతుబీమాను హైజాక్ చేస్తే, ఇప్పుడు కేంద్రంలో ఉన్న జాతీయ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న విషయం దేశ ప్రజలందరికీ తెలిసిందే! తెలంగాణలోని కేసీఆర్ పథకాలు.. పారదర్శక పాలన చూసే కదా.. ప్రజలు దేశానికీ కేసీఆర్‌లాంటి నాయకుడు.. లాంటి ఏంటీ.. కేసీఆరే కావాలని కోరుకున్నారు! ఇప్పుడు ఈ మ్యానిఫెస్టో చూసి ఇప్పుడైతే కచ్చితంగా కేసీఆరే ప్రధాని కావాలని డిమాండ్ చేసి.. ఆ డిమాండ్‌ను రేప్పొద్దున లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లుగా కురిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. నిజానికి ఆ పదవికి అన్ని అర్హతలు, సమర్థత ఉన్న నాయకుడు కేసీఆర్.

హామీలు.. పథకాలు ప్రకటించడమేకాదు వాటిని ప్రాక్టికల్‌గా అమలు చేసిన ముఖ్యమంత్రి ఆయన. కిందటి ఎన్నికల్లో ఇచ్చిన హామీలనూ తప్పలేదు. అనేకం ఇవ్వని హామీలను కూడా అమలు చేసి చూపెట్టిన సమర్థత ఆయనది. రాష్ట్రాన్ని దేశానికే అన్నపూర్ణ చేస్తానని చెప్పి చేసి చూపించారు. అవినీతి నలుచదరంగా.. అభివృద్ధి ఏకపక్షంగా, 300 డిగ్రీల్లో అశాంతి.. 60 డిగ్రీల్లో భద్రత, ముప్పాపు పాళ్లు ఆర్జన.. ఒక పాలు పాలన ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. తెలంగాణకు ఏనాడు మాడల్ కాదని.. కారాదని తెలంగాణ పోరాటానికి నడుం కట్టినప్పుడే నిశ్చయించుకున్నారు. అందుకే బంగారు తెలంగాణకు పక్కా పథకం రూపొందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచి నేటివరకు దానికోసమే పాటుపడుతున్నారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆయన చేసిన పని.. పాలనను పారదర్శకం చేయడం. అందుకు ఆయన ఎంచుకున్న మార్గం.. పాలనలో అందరినీ భాగస్వామ్యం చేయడం. అయిన వాళ్లకు కంచాలు..కాని వాళ్లకు ఆకులుగా లేదు ఆయన ప్రవర్తన. అసలు అయిన వాళ్లు.. కాని వాళ్లనే తేడానే రానివ్వలేదు. తెలంగాణకు ఓ తండ్రిలా నిలబడ్డాడు. కుటుంబ పెద్దలా బాధ్యతనే నిర్వర్తించారు, తప్ప హక్కును ప్రదర్శించలేదు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏనాడు తెలంగాణ దళిత, బహుజనులకు లభించని పదవులను తెలంగాణలో వాళ్లకు అందేలా చేశారు కేసీఆర్. అసెంబ్లీ స్పీకర్‌గా బీసీ (మధుసూధనాచారి)ని నియమించారు. శాసన మండలికి ఒక బీసీ (స్వామిగౌడ్)నే చైర్మన్‌గా చేశారు. అంతేనా.. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా ఒక దళితుడి (ఘంటా చక్రపాణి)కి అవకాశం ఇచ్చారు. అదే కోవలో తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు చైర్మన్‌గా జస్టిస్ డాక్టర్ చంద్రయ్యను, లోకాయుక్తగా జస్టిస్ రాములు, స్టేట్ చీఫ్ ఇన్మర్మేషన్ కమిషనర్‌గా సదారామ్‌ను నియమించారు. ఇలా రాజ్యాంగ బద్ధమైన పదువులనే కాదు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు కార్పొరేషన్ల చైర్మన్ హోదాలనూ, జిల్లాల్లో ఇంకెన్నో పదవులనూ దళితబహుజనులకు ఇచ్చారు. మొదటిసారిగా హైకోర్టులో అడ్వొకేట్ జనరల్‌ను బీసీని నియమించి, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా ప్రొఫెసర్ అర్ లింబాద్రి (దళితుడు)ని నియమించి ఇలాంటి ఎన్నో పదవుల్లో వర్ణ, వర్గ భేదాల్లేకుండా సమతుల్యం పాటిస్తున్నారు. నాటి నుంచి అణగారిపోతున్న సామాజిక వర్గాలకు సాధికారత కల్పిస్తున్నారు. వాళ్ల హక్కులను గౌరవిస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతున్నారు.

ఇతర పార్టీల్లో కీలకమైన పాత్ర పోషిస్తూ తెలంగాణ అంశంలో ఆ పార్టీలో గుర్తింపు దక్కనికే కేశవరావును తన పార్టీకి పెద్ద దిక్కుగా గౌరవిస్తున్నారు. అంతర్గత రాజకీయాలు.. కుతంత్రాలను ఎదుర్కోలేక అవమానపడిన డీ శ్రీనివాస్‌కు తన పార్టీ గొడుగు పట్టారు. సీనియర్ నేతగా సముచిత స్థానం కల్పించారు. ఆ పరంపర నేటికీ కొనసాగుతూనే ఉంది. ఉదాహరణ.. దాసోజు శ్రవణ్‌కుమార్, పొన్నాల లక్ష్మయ్యలే! వివిధ పార్టీలను వీడిన ఆ నేతలనూ సాదరంగా ఆహ్వానించారు. దాసోజును పెద్దల సభకు పంపేందుకు ప్రయత్నించారు. సీపీఎం అవమానపరిచిన నోముల నర్సింహయ్యకు పెద్దపీట వేశారు. టీడీపీని వదిలిన నేతలకూ పార్టీ పదవులు ఇచ్చి.. వారి శక్తిసామర్థ్యాలను రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించుకొంటున్నారు. వారి నిజాయతీని శంకించలేదు. అవమానపరచలేదు.

అచ్చట పూచిన చిరుకొమ్మయిన చేవ అన్నట్టు తెలంగాణలోని ప్రతి సామాజిక కార్యకర్త, ప్రతి పోరాట వీరుడు. ప్రతి మేధావి, ఆలోచనా రాష్ట్రాభివృద్ధికి తోడయ్యేలా చూడటంలో తనకు సాటి లేరని కేసీఆర్ నిరూపించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో తనతో నడిచిన .. తనకు బాసటగా నిలబడ్డ విద్యార్థి సంఘాలనూ మరువలేదు. వారి సేవలకూ గుర్తింపునిచ్చారు. నిజానికి ఎవరినీ నొప్పించక.. అందరినీ ఒప్పించడమనేది ఉద్యమ నేతగా.. తెలంగాణ సాధన కర్తగా.. తెలంగాణ అభిమాన ముఖ్యమంత్రిగా ఆయనకు పెద్ద టాస్కే. సాధ్యంకాని విషయమే! అయినా సుసాధ్యం చేసి చూపించారు.

కులం, మతం, వర్గం అనే తారతమ్యాల పునాదుల మీదే నిర్మాణమైన దేశం మనది. ఆ వివక్షతోనే కొనసాగే సంస్కృతి ఈ దేశానిది. ఆ మూసలోంచి తెలంగాణను తప్పించి, తారతమ్యాల సవాలులను అందరికీ ప్రాధాన్యం అనే సొల్యూషన్‌తో ఎదుర్కొన్న నేత కేసీఆర్. ఆ సమీకరణల కోసం ప్రత్యేక తెలంగాణ పోరాటం నుంచే కసరత్తు మొదలుపెట్టారు. తెలంగాణ ఏర్పడ్డాక అమలుకు శ్రీకారం చుట్టారు. వరుసగా రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు అంటేనే ఆ యుద్ధంలో గెలిచినట్టు లెక్క. మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజాభిమానం ఓటుగా పోటెత్తబోతోంది అంటే కేసీఆర్ తెలంగాణకు ఇచ్చిన.. ఇస్తున్న భద్రత, భరోసా మీద ప్రజలకున్న అపార విశ్వాసం కింద లెక్క. ఆ విశ్వాసం తెలంగాణ ప్రజల ఆత్మవిశ్వాసం.. ఆత్మగౌరవానికి ప్రతీక!!

రెండు విడతలు ప్రజాభిమానంతో ముఖ్యమంత్రి అవడమంటే ఆషామాషీ వ్యవహారం కాదు. అదే వెల్లువ.. మూడో విడతకూ కొనసాగడమంటే అంత ఈజీ కాదు. కానీ తెలంగాణపట్ల తనకున్న కమిట్‌మెంట్.. అంతకే మాత్రం తగ్గని కార్యాచరణతో సాధ్యం చేసుకుంటున్నారు కేసీఆర్. ఎంతలా అంటే ఆ కార్యదీక్ష దేశానికీ ఉపయోగపడితే బాగుండు అని దేశప్రజలు కోరుకునేంతగా!!

మన సీఎంగా.. ఎవరుండాలి?

అది కరీంనగర్ జిల్లా నూకపల్లి క్రాస్‌రోడ్డు. అక్టోబరు 19వ తేదీ ఉదయం. కాంగ్రెస్ యువ(?) నేత రాహుల్‌గాంధీ రోడ్‌షో చేస్తూ చేస్తూ ఒక మొబైల్ టిఫిన్ సెంటర్ వద్దకు పోయిండు. కాలుతున్న గ్రానైట్ బండ మీద అట్టు పోసిండు. ఆ అట్టును ప్లేటులో వేసుకున్నడు. 'మీరూ తినండి' అంటూ చుట్టూ ఉన్న కాంగ్రెస్ నేతలకు తలా ఒక ముక్క ఆఫర్ చేసి... బాగా 'ఆకలి'తో ఉన్నాడేమో, ఎక్కువ తానే తిన్నడు. ఆ తర్వాత ఒకరితో (అతడు మన తెలంగాణ వాడే కావచ్చు) చాక్లెట్ తెప్పించిండు.

అక్కడే ఒక నడి వయస్కురాలి ఒడిలో కూర్చున్న చిన్న పిల్లగాడి ముందు ఆ చాక్లెట్ పెట్టిండు. ఆ పిల్లగాడు ఆశగా చాక్లెట్ తీసుకోవడానికి చేయిసాచిండు. రాహుల్ తన చేయి పక్కకు తీసిండు. పిల్లగాడు నిరాశపడ్డడు. రాహుల్ మళ్లీ చెయ్యి ముందుకు పెట్టిండు. పిల్లగాడు దాన్ని అందుకోవడానికి ప్రయత్నించిండు. రాహుల్ వెనక్కి జరిపిండు. రాహుల్ చాక్లెట్‌ను ముందుకు పెట్టడం, ఆ పిల్లగాడు అది తనకే అని ఆశపడి అందుకోజూడటం, రాహుల్ అటు పెట్టడం, ఇటు పెట్టడం, అందకుండా చేయడం, ఆ బాబు మోసపోవడం ఇలా అనేకసార్లు జరిగింది.

చివరికి రాహుల్ చెయ్యి ముందుకు జరిపినప్పుడు, ఆ పిల్లగాడు అమాంతం, చటుక్కున, దూకుడుగా అతడి చేతుల్లోంచి చాక్లెట్‌ను గుంజుకున్నాడు... నోరారా నవ్వుతూ! రాహుల్ కూడా కొంచెం కొంటెగా నవ్వుతూ అక్కడినుంచి వెళ్లిపోయిండు!

తిగుళ్ల కృష్ణమూర్తి

చిన్న సంఘటనే కావచ్చు. చిన్న మాటే కావచ్చు. మజాక్‌గా, తమాషాగానే కనిపించవచ్చు. కానీ అవే మన స్వభావాన్ని పట్టిస్తాయి. లోపలి గుట్టును బయటపెడతాయి. సింపుల్ టెస్ట్ ద్వారా సైకాలజిస్టులు మన వ్యక్తిత్వమేమిటో కనుక్కునే ప్రయత్నం చేస్తారు కదా.. అట్లా! రాహుల్-చాక్లెట్ ఉదంతాన్ని చూసిన నాకు రెండు గుర్తుకొచ్చాయి. ఒకటి గతం. రెండు వర్తమానం.

గతమేమిటంటే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంపై కూడా కాంగ్రెస్ దాదాపు 60 ఏండ్లు ఇలాంటి 'చాక్లెట్ ఆటే' ఆడింది. ఇచ్చీ ఇవ్వకుండా, ఇవ్వకుండా ఇచ్చినట్టు, అనేకసార్లు మజాక్ చేసింది. చిన్నపిల్లలతో చేసినట్టే! దాని ఫలితం వందల ప్రాణాలు పోయాయి, వందల ఏండ్ల వెనకబాటు! చివరికి కేసీఆర్ యూపీఏ ప్రభుత్వం చేతిలోంచి తెలివిగా తెలంగాణ రాష్ట్రాన్ని గుంజుకోగలిగాడు.

ఇది గతం. ఇక వర్తమానం ఏమిటంటారా? అది ఎన్నికల హామీలనే అందమైన చాక్లెట్‌ను ఎరగా వేసి, అధికారమనే అట్టును ఆరగించే కాంగ్రెస్ ఆలోచనా ధోరణి. ఇక్కడ చాక్లెట్ మనదే. దాన్ని తెచ్చినవాడు మనవాడే. దాన్ని కొనేందుకు పెట్టిన ఖర్చు మనదే. మన దాన్నే మనకు ఆశగా చూపి, మజ్జిగ మనకు పోసి, మీగడ మింగే ధోరణి అది!

ప్రతి జీవికీ, మనిషికీ, పార్టీకీ ఒక స్వభావం ఉంటది. అది పుట్టుగుణం. మారేది కాదు. మార్చాలనుకున్నా, ఏమార్చాలనుకున్న అయ్యే పని కాదు. స్వతంత్ర భారతంలో, రాజకీయ పార్టీగా కాంగ్రెస్ పుట్టుగుణం ఏమిటో ఈ దేశం 75 ఏండ్ల నుంచీ చూస్తూనే ఉన్నది. తెలంగాణ 60 ఏండ్ల పాటు అనుభవించింది. ఆరు దశాబ్దాల కాంగ్రెస్, తదితర ఉమ్మడి పాలకుల పాలనలో కరెంటు లేదు. ప్రాజెక్టులు లేవు. చెరువుల బాగు లేదు. సాగునీళ్లు లేవు. తాగే నీళ్లు లేవు. దవాఖానాలు లేవు. మెడికల్ కాలేజీలు లేవు. పల్లెలకు రోడ్లు లేవు. పట్టణాల్లో అభివృద్ధి లేదు. మన పండుగలకు ఆదరణ లేదు. చివరికి హైదరాబాద్‌లో మనింటి ముందు బతుకమ్మ ఆడుకునే స్వతంత్రం లేదు. మన యాసకు గౌరవం లేదు. మన కళలకు విలువ లేదు. మన ప్రాంతానికి అస్తిత్వం లేదు. మనకు స్వపరిపాలన అధికారం లేదు. మన హైదరాబాద్ డబ్బు మనది కాదు. మన భూములకు కోట్లు కాదు కదా; లక్షలు పలికే పరిస్థితి లేదు. మనకు గోదావరి, కృష్ణా నీళ్లు వాడుకునే అధికారం లేదు. మన పాలమూరు నేలకు పంటలు పండించుకునే యోగ్యత లేదు. మన నల్లగొండకు ఫ్లోరైడ్ లేని నీళ్లు తాగే అర్హత లేదు. మన ఉద్యోగాలు మన పిల్లలకు రావు. మన ముసలవ్వకు పింఛను రాదు. మన ఉద్యోగికి ఉర్దూ మాట్లాడే స్వేచ్ఛ లేదు. మన సిబ్బందికి మంచి జీతం తీసుకునే ముచ్చట లేదు.

ఇన్ని మాటలెందుకు? 60 ఏండ్ల పాటు మనం మనమే కాదు; మనుషులమే కాదు! మనిషి రూపు కట్టిన దుఃఖం మనం! జీవం లేని జీవులం! మన ప్రతినిధులుగా ఉన్న ఇదే కాంగ్రెస్ నాయకులు వలస పాలకులకు బానిసలు! ఇది నిజం కాదా?

పది, పదిహేనేండ్ల కిందట తెలంగాణ ఏమిటో, మన గోసేమిటో, మనం పడ్డ కష్టాలేమిటో, ఇప్పటి టీనేజ్ పిల్లలు చూడకపోవచ్చు. ఉడుకు రక్తం యువకులకు తెల్వకపోవచ్చు. కానీ మనకు తెలుసు కదా! నిన్ననే వచ్చిన 2016 పింఛనుతో సామాను కొనుక్కుని, కడుపునిండా తిని, 24 గంటలు తిరుగుతున్న ఫ్యాను కింద, నులక మంచం మీద పండుకుని, గుప్పెడు గుండె మీద చెయ్యి వేసుకుని వింటే, నిన్నటి సంగతేమిటో మనసు చిన్నగా, చెవిలోనైనా చెప్తుంది కదా!

మరి గత పదేండ్లలో కేసీఆర్ పరిపాలనలో ఏం జరిగింది? కరెంటు కష్టం పోలేదా? సాగునీళ్ల కష్టం పోలేదా? తాగు నీళ్ల కోసం కోసుల కొద్దీ నడిచే కష్టం పోలేదా? మన భూముల విలువ పెరగలేదా? మన ఎవుసం తెరిపిన పడలేదా? మన ఉద్యోగాలు మన పిల్లలకే రావడం లేదా? మన బాసకు, మన యాసకు గౌరవం పెరగలేదా? ప్రపంచం ప్రపంచమే మన బతుకమ్మ ఆడటం లేదా? మన ఉద్యోగికి దేశంలోనే ఎక్కువ జీతం అందలేదా? పాలమూరు వలస కష్టం పారిపోలేదా? నల్లగొండలో ఫ్లోరైడ్ మాయం కాలేదా? మన హైదరాబాద్ అమెరికాను తలపించేలా మారలేదా? మన కళలకు, కళాకారులకు గౌరవం దక్కలేదా? మన రోడ్లు బాగు కాలేదా? మన చెరువుల్లో, చెక్‌డ్యాముల్లో నిరంతరం నీళ్లు నిండుగ ఉండటం లేదా? తెలంగాణ నడిబొడ్డున సాగరాలు వెలువలేదా? మన ప్రాజెక్టులు పూర్తి కాలేదా? మన పల్లె పట్నం చల్లగా లొల్లులు లేకుండా మారలేదా? ఇట్లా చెప్తూ పోతే ఇంకా ఎన్నో! ఇవన్నీ నిజం కదా! పారే నీళ్లు, ఆగిన కన్నీళ్లు.. మన కన్ను మనకు అబద్ధం చెప్పదు కదా! ఇవాళ్టి తెలంగాణ ఓనర్స్ ప్రైడ్, నైబర్స్ ఎన్వీ!

దశాబ్దాల కిందట ఏర్పడి, అనేక వనరులు సమృద్ధిగా ఉన్న రాష్ట్రాలు కూడా తెలంగాణతో పోటీ పడలేక పారిపోతున్న పరిస్థితి. చెప్పినవాటి గురించే చెప్పడం అవసరం లేదు. దేశంలోనే ఎక్కడా లేనన్ని సృజనాత్మక పథకాలు, పింఛన్లు, జీతాలు తెలంగాణలో ఉన్నాయంటే ఆ ఘనతకు కారణం, కారకుడు ఒకే ఒక్కడు... కేసీఆర్! ఆయనకు తెలంగాణ మీద ఉన్న ప్రేమ! తెచ్చిన కొత్త రాష్ట్రాన్ని, జనానికి నచ్చేలాగా, మెచ్చేలాగ పునాది వేయాలన్న సంకల్పం. రాష్ట్రాన్ని సాధించడంతోనే కేసీఆర్ లక్ష్యం నెరవేరలేదు. దాన్ని నిలబెట్టే పనినీ ఆయనే తలకెత్తుకున్నడు. మనం కొత్త ఇల్లు కట్టుకుంటేనే సవాలక్ష సమస్యలుంటయి. మరి దారి తెన్నూ తెల్వని కొత్త రాష్ట్రానికి! తెలంగాణ ఉద్యమాన్ని తలకెత్తుకున్నప్పుడు కూడా ఎన్ని అడ్డంకులు? ఎన్ని అవమానాలు? ఎన్ని ఓటములు? ఎన్ని ఒడిదుడుకులు? మరి సాధించలేదా! గమ్యాన్ని ఎంచుకోవడం సులువు. చేరుకోవడం కష్టం. ఎందుకంటే ఒక ప్రాసెస్‌ను అమలుచేసే క్రమంలో ప్రాక్టికల్‌గా అనేక సమస్యలు వస్తుంటాయి. ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ తెలంగాణను సాధించినట్టే, ఒక్కో అవరోధాన్నీ అధిగమిస్తూ తెలంగాణను ప్రగతి పథంలో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు కేసీఆర్. అందుకు బలమైన పునాది వేసిండు. దాని ఫలితాలను సమాజం ఇప్పుడిప్పుడే చూస్తున్నది.

ఈ క్రమంలో ఇప్పుడు పదేండ్ల తర్వాత, ఎన్నికల ముంగిట తెలంగాణ మరో మలుపులో నిలిచింది. మన ముందున్నవి రెండే ప్రశ్నలు. మరోసారి రాళ్లు రప్పల డొంకదారిలోకి మర్లడమా? ఇలాగే రాచమార్గంలో ముందుకు సాగడమా? వర్తమానం సవ్యంగా ఉండి, భవిష్యత్తులోకి స్థిరంగా వెళ్లాలంటే గతం నుంచి పాఠాలు నేర్చుకోవడం అవసరం. గతంలేని వర్తమానం లేదు. వర్తమానం లేని భవిష్యత్తు కూడా లేదు.

ఇదివరకు ఏం చేసినం? దానివల్ల ఏం జరిగింది? ఇప్పుడు ఏం చేస్తున్నం? దానివల్ల ఏం జరుగుతది? అనే 4ప్రశ్నలు మనకు మనమే వేసుకుంటే, జవాబు సులువుగానే దొరుకుతది. సమాజాన్ని నడిపించే విద్యావంతులు, ఉద్యోగు లు, ఉపాధ్యాయులు ఆలోచించాల్సిన అంశమిది. తొగుటలో నడి ఎండలో, నిండు బహిరంగ సభలో గౌరవనీయుడైన ఒక ప్రధానోపాధ్యాయుడిని నిలబెట్టి, తెలివి తక్కువ ప్రశ్నలు వేసి, సస్పెండ్ చేసి, అవమానించిన సీఎంల కాలం ఎట్లుండె? ఇప్పుడెట్లున్నది? గతాన్ని మరచిపోవడం ఆత్మద్రోహం చేసుకున్నట్టే!

ఎన్నికల ముంగిట రెండు ప్రశ్నలు మన ముందు నిలుస్తున్నయి. 1.కాంగ్రెస్ ఇస్తున్న హామీలు. 2.పదేండ్ల తెలంగాణలో సమస్యలు. మొదటిదాని గురించి చూద్దాం. రాహుల్‌గాంధీ తెలంగాణకు ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. మరి వాటిని వాళ్లు అధికారంలో ఉన్న దశాబ్దాల కాలంలో దేశంలోగానీ, ఉమ్మడి ఏపీలో గానీ ఎందుకు అమలు చేయలేదు? ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదు? తామింతకు ముందూ పరిపాలించిన కర్ణాటకలో, మళ్లీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా కనీసం, కరెంటైనా ఎందుకు సరిగ్గా ఇవ్వలేకపోతున్నారు? రైతుల సంగతి సరే, వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌కు సైతం విద్యుత్తు కొరత వల్ల కరెంటు కట్ చేసి ప్రపంచం ముందు దేశం పరువు తీసిన పార్టీ ఇప్పుడు తెలంగాణలో ఎవరి నాయకత్వంలో ముందుకు వస్తుంది? కాంగ్రెస్ అధికారానికి కర్ణాటకను మాడల్‌గా చూపిస్తున్నప్పుడు, కాంగ్రెస్ అవినీతికి, దుష్పరిపాలనకు కూడా కర్ణాటక మాడల్‌గా నిలుస్తుంది కదా!

ఈ మౌలికమైన ప్రశ్నలకు జవాబు చెప్పకుండా అట్లు పోస్తా, చాక్లెట్లు ఇస్తా అని కెమెరాల ముందు షో చేస్తే చూసేందుకు మజాక్‌గానే ఉంటుంది. నమ్మితే తర్వాత బతుకే మజాక్ అయిపోతది. మంథనికి నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించిన, దేశానికి ప్రధానిగా పనిచేసిన, కష్టకాలంలో కాంగ్రెస్‌ను అధికారంలో నిలబెట్టిన, ఆర్థిక సంస్కరణలతో భారత్‌ను బతికించిన, నాయనమ్మ ఇందిరమ్మతో కలిసి పనిచేసిన, నాన్న రాజీవ్‌కే రాజకీయం నేర్పిన, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు, తన తాతలాంటి వ్యక్తికి, కనీసం దండ వేసి దండం పెట్టలేని రాహుల్‌కు తెలంగాణ మీద ప్రేమ, గౌరవం ఉందంటే ఎట్లా నమ్మగలం? జనంలో తిరగడం ముఖ్యమా? జనం సమస్యలు పరిష్కరించడమా? రాహుల్ జనం మనిషే అయితే, తెలంగాణ కష్టాల్లో ఉన్నప్పుడు ఎన్నిసార్లు ఇక్కడికి వచ్చిండు? కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో ఎంత సాయం చేయించిండు? అప్పుడెప్పుడూ లేని ప్రేమ ఇప్పుడు ఎన్నికల సమయంలోనే ఎందుకు పుట్టుకొచ్చింది? ఎందుకంటే నాడు 2014లో కేంద్రంలో అధికారానికి తెలంగాణ దగ్గరిదారి అవుతుందనుకున్నరు. ఇప్పుడు ఢిల్లీలో మోదీని కొట్టడానికి తెలంగాణ పనికొస్తుందనుకుంటున్నరు. కాంగ్రెస్ ప్రేమ కేంద్రంలో అధికారంపైనే తప్ప, తెలంగాణపై కాదు!

రాహుల్ ప్రజల మనిషే అయితే, తెలంగాణ కష్టాల్లో ఉన్నప్పుడు ఎన్నిసార్లు ఇక్కడికి వచ్చిండు? కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో ఎంత సాయం చేయించిండు? అప్పుడెప్పుడూ లేని ప్రేమ ఇప్పుడు ఎన్నికల సమయంలోనే ఎందుకు పుట్టుకొచ్చింది? ఎందుకంటే నాడు 2014లో కేంద్రంలో అధికారానికి తెలంగాణ దగ్గరిదారి అవుతుందనుకున్నరు. ఇప్పుడు ఢిల్లీలో మోదీని కొట్టడానికి తెలంగాణ పనికొస్తుందనుకుంటున్నరు. కాంగ్రెస్ ప్రేమ కేంద్రంలో అధికారంపైనే తప్ప, తెలంగాణపై కాదు!



అట్లు పోస్తా, చాక్లెట్లు ఇస్తా అని కెమెరాల ముందు షో చేస్తే చూసేందుకు మజాక్‌గానే ఉంటుంది. నమ్మితే తర్వాత బతుకే మజాక్ అయిపోతది. మంథనికి నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించిన, దేశానికి ప్రధానిగా పనిచేసిన, కష్టకాలంలో కాంగ్రెస్‌ను అధికారంలో నిలబెట్టిన, ఆర్థిక సంస్కరణలతో భారత్‌ను బతికించిన, రాజీవ్‌కే రాజకీయం నేర్పిన, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు, తన తాతలాంటి వ్యక్తికి, కనీసం దండ వేసి దండం పెట్టలేని రాహుల్‌కు తెలంగాణ మీద ప్రేమ, గౌరవం ఉందంటే ఎట్లా నమ్మగలం?జనంలో తిరగడం ముఖ్యమా? జనం సమస్యలు పరిష్కరించడమా?

ఇక రెండోది... పదేండ్ల తెలంగాణలో సమస్యల సంగతి. కొన్ని సమస్యలున్న మాట వాస్తవం. లోపాలున్న మాటా నిజం. అయితే ప్రగతి అయినా, పథకాలైనా సాపేక్షికమైనవి. సమకాలీనమైనవి. మరి కొలబద్ద ఏమిటి? 2014 కంటే సమస్యలు తగ్గినయా? పెరిగినయా? పదేండ్ల కిందటి కంటే బాగుపడ్డమా? చెడిపోయినమా? సమస్యలను సృష్టించుకుంటున్నమా? పరిష్కరించుకునే దిశగా వెళ్తున్నమా? ప్రత్యేక రాష్ట్రం కోసం 60 ఏండ్లు తండ్లాడి, 13 ఏండ్ల పాటు కొట్లాడిన వాండ్లం, పట్టాలెక్కిన రాష్ట్రాన్ని పరుగులు తీయించడానికి మరికొన్ని పర్యాయాలు ఆగలేమా? కేసీఆర్‌కు సమయం ఇవ్వలేమా? 60 ఏండ్లుగా సవాలక్ష సమస్యల్లో చిక్కుకుని ఉన్న తెలంగాణను దారిలో పెట్టడానికి కేవలం 10 ఏండ్ల సమయం ఎట్లా సరిపోతుంది? గుడ్డిగా వ్యతిరేకించడం కాదు.. మన వ్యతిరేకతకు ఒక హేతుబద్ధత, ప్రాతిపదిక ఉండాలి కదా! పిల్లలు అడుగుతున్నరని మనం ఓటేయడం కాదు; 2014కు ముందు తెలంగాణ ఎట్లుండెనో పిల్లలకు చెప్పాల్సిన సమయం ఇది!

'తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పది వేలు' అన్నారు పెద్దలు. దేదీప్యమానంగా వెలుగుతున్న తెలంగాణపై ఇప్పుడు అనేకమంది కండ్లు పడ్డాయి. ఇప్పుడు కర్ణాటక నుంచి కొల్లగొడుతున్నట్టే, రేపు తెలంగాణ నుంచీ మూటలు మళ్లించవచ్చనే ఆశతో మాయ మాటలు చెప్తున్నారు. తెలంగాణ మమ్మల్ని దాటిపోయిందే అన్న అసూయతో కొందరు, మా పెత్తనం పోయిందే అన్న దుగ్ధతో కొందరు, అక్కడ దొరకని 'డాబు'ను ఇక్కడ వెతుక్కునే ప్రయత్నాల్లో కొందరు, ఉత్తరాదిలో జరిగే నష్టాన్ని తెలంగాణలో పూడ్చుకునే ఎత్తుగడలో కొందరు, అన్న ఇవ్వనిదాన్ని సాధించే ప్రయత్నంలో చెల్లెలు.. ఇప్పుడు అందరి కండ్లూ తెలంగాణ పైనే! అందరి టార్గెట్ కేసీఆరే! గతంలో ఏమీ చేయకుండా, రేపు అధికారమిస్తే చేస్తామని చెప్తున్నవారు ఒకరు. మోచేతికి బెల్లం పెట్టి నాకించే వ్యవహారం వారిది. నిన్న చేసింది చూపించి, నేడు ఓట్లడుగుతున్న వాడు కేసీఆర్. ఎవరిని ఎంచుకోవాలనేది మన విజ్ఞత. కేసీఆర్‌కు ఓటేయకపోతే ఇప్పుడిస్తున్నవన్నీ పోతయా? అన్నది ఒక పిచ్చి ప్రశ్న. ఏదైనా తెచ్చుకోవడం కష్టం పోగొట్టుకోవడం సులువు! 1948లోనే వచ్చిన తెలంగాణను 1956లో ఎంతలో పోగొట్టుకున్నం?!

నేను నడి వయస్సులో ఉన్న తెలంగాణవాసిని, తెలంగాణవాదిని. గతాన్ని, వర్తమానాన్ని పోల్చి చూసుకునే చైతన్యం ఉన్నవాడిని. నేనే కాదు; మొత్తం తెలంగాణ ఇలాంటి చైతన్యం ఉన్నదే. అందువల్లే రెండుసార్లు (1948లో, 2014లో) తెలంగాణను తెచ్చుకోగలిగినం. రెండు